## దటీజ్ తెలంగాణ

24 కోట్ల జనాభా ఉన్న ఉత్తరప్రదేశ్‌లోని యోగీ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు కిందటేడాది రూ. 24,420 కోట్లు ఖర్చు చేస్తే, 3.9 కోట్ల జనాభా ఉన్న తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం నిరుడు రూ. 35 వేల కోట్లు ఖర్చు చేసింది. సంక్షేమ పథకాల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఏడాదిలో చేస్తున్న ఖర్చుతో సిక్కిం రాష్ట్రాన్ని మూడేండ్లపాటు పోషించవచ్చు.



సంక్షేమం

ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుడి కుటుంబాన్ని మానవతా దృక్పథంతో ఆదుకోవాలన్న లక్ష్యంతో కేసీఆర్ సర్కార్ మత్స్యకారులకు ప్రమాద బీమా పథకాన్ని తీసుకొచ్చింది. ఎవరైనా మత్స్యకారుడు ప్రమాదవశాత్తు కన్నుమూస్తే బాధిత కుటుంబానికి రూ.6 లక్షల మేర బీమా మొత్తాన్ని అందిస్తున్నది. ఈ పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ.


మత్స్యకారులకు ప్రమాద బీమా

పథకం ప్రారంభం **2016**

లబ్ధిదారులు **840** కుటుంబాలు

బీమా మొత్తం రూ.**6** లక్షలు

## పంచ్ పటాకా




### కహానీ హామీలు

రైతులకు 15000/-

కౌలు రైతులకు 15000/-

రైతు కూలీలకు 12000/-

భూమి ఉండి వ్యవసాయం చేసుకునే ప్రతి ఒక్కరూ రైతు కూలీనే కదా? వారి పొలంలో పని అయిపోయినంక ఉపాధి కోసం వేరే పొలాల్లో కూలికి పోతరు.

భూమి ఉండి సరిపోక ఇంకొంత కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసే వాళ్లు కౌలు రైతులు.

ఇక్కడ పని అయ్యాక ఉపాధి కోసం వేరే పొలాల్లో పని చేస్తారు కాబట్టి వీరు రైతు కూలీలు కూడా. కాంగ్రెస్ లెక్క ప్రకారం

ఒకే రైతు రైతు భరోసాకు అర్హుడు, కౌలు రైతుకు అర్హుడు, రైతు కూలీకి అర్హుడు

| అంటే ఒక ఎకరం ఉండి ఒక ఎకరం కౌలుకు చేసే రైతుకు | అంటే రెండు ఎకరాలు ఉండి రెండు ఎకరాలు కౌలుకు చేసే రైతుకు |
|---|---|
| 15000 | 30000 |
| +15000 | +30000 |
| +12000 | +12000 |
| = 42000/- | = 72000/- |

హా హా హా హా

ఎట్లా నమ్ముతరు

ఎవరు ఎడ్డోళ్లు?

-పాశం రఘునందన్‌రెడ్డి

గోడలపై జాజు రాతలు.. తలుపులకు 'మీ ఓటు మాకే' అంటూ స్టిక్కర్లు. లౌడ్‌స్పీకర్లతో ఆటోల్లో వీధివీధి తిరుగుతూ విన్నపాలు.. సోషల్ మీడియా ఎంట్రీతో ఈ సిత్రాలు మాయమైనయ్. ఎన్ని'కళ'నే మారిపోయింది. మీ ఒక్క డైలాగ్ చాలు..

వేల ఓట్లు కురిపిస్తామంటున్నారు పీఆర్ ఏజెన్సీలు. అడుగు బయటపెట్టకుండానే అభ్యర్థులను ఫేమస్ చేస్తున్నారు సామాజిక మాధ్యమాల సారథులు. వాట్సాప్ స్టేటస్‌లో క్యాండిడేట్ లెవల్ ఫిక్స్ చేస్తున్నారు.

యూట్యూబ్ షాట్స్‌తో ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తున్నారు. ఇన్‌స్టా రీల్స్‌లో ఇన్‌స్టంట్‌గా ఓటర్లను వశపర్చుకుంటున్నారు. 'ఎక్స్' హ్యాండిల్‌తో గెలుపోటములను డిసైడ్ చేస్తున్నారు. ఈ వ్యవహారాన్నంతా అభ్యర్థుల తరపున పొలిటికల్ కన్సల్టింగ్ ఏజెన్సీలు, పబ్లిక్ రిలేషన్స్ ఏజెన్సీలు చూసుకుంటున్నాయి. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక్కో అభ్యర్థి కోసం ఒక్కో సోషల్ మీడియా టీమ్ పనిచేస్తున్నది.



ట్రెండ్ గురూ

# హైర్ మీ.. వైరల్ యూ

## రాజ'కీ'యంలో సోషల్ మీడియా హైప్

### పీఆర్ ఏజెన్సీలకు అభ్యర్థుల కాంట్రాక్టులు.. లైకుకో రేటు.. పోస్టుకు సప'రేటు'

**హోరాహోరీ** ప్రచారాలు పాతముచ్చట. ఇప్పుడు వార్ అంతా సోషల్ మీడియాలోనే! ఎన్నికల ప్రణాళిక అంతా మైక్రో మేనేజ్‌మెంట్ వైపు అడుగులు వేస్తున్నది. ఈ వ్యూహంలో ప్రతి ఇల్లూ ఒక యూనిట్. ప్రతి ఓటరూ టార్గెటే. ఇందుకు సామాజిక మాధ్యమాలే చేపల వలలుగా పనిచేస్తున్నాయి. ఈ చేపల వేటలో మత్స్యకారుల పాత్ర వ్యూహకర్తలదే. అందుకే ప్రశాంత్ కిశోర్, సౌరభ్ వ్యాస్, గౌరవ్ రాథోడ్, పార్థదాస్, సందీప్ పాఠక్ వంటి మేధావులతో పార్టీలు ఒప్పందం చేసుకుంటున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో కూడా జాతీయస్థాయిలో ప్రముఖంగా వినిపించే ఐప్యాక్, మైండ్ షేర్ అనలిటిక్స్, మిషన్ చాణక్య, పొలిటికల్ ఎడ్జ్, ఆప్‌కోర్ టీమ్ వంటి సంస్థలు రంగంలోకి దిగినట్టు సమాచారం. ఇందుకోసం ఈ సంస్థలు అభ్యర్థుల రేంజ్‌ను, అందించాల్సిన సేవలను బట్టి లక్షల్లో డబ్బులు తీసుకుంటున్నాయి.



**ఖర్చుకు తగినంత ఎలివేషన్స్..**

సోషల్ మీడియా అకౌంట్లలో వేలల్లో ఫాలోవర్స్, లైక్స్ ఉంటేనే టికెట్లు ఇస్తామని కొన్ని పార్టీలు ప్రకటించాయంటే సామాజిక మాధ్యమాల ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోవచ్చు. అభ్యర్థుల బలం ఏపాటిదో తెలుసుకోవడానికి ఇప్పుడు సోషల్ మీడియానే కొలమానం. అందుకే ఇన్‌ఫ్లూయెన్సర్ల టీమ్‌లు ఇప్పుడు కీలకంగా మారాయి. ఫాలోవర్లు, లైక్‌లు పెంచే టెక్నిక్‌లు ఈ బృందాల దగ్గర ఉంటాయి. ఇక, అభ్యర్థులకు సినిమాటిక్ ఎలివేషన్స్ ఇచ్చి సోషల్ మీడియాలో హీరోను చేస్తాయి. తమ అభ్యర్థి.. ప్రజలతో మాట్లాడే విధానం మొత్తం క్యాడిడ్ స్టైల్‌లో వీడియోలు, ఫొటోలు తీయడం, వాటిని అందంగా ఎడిట్ చేయడం, దానికి సరిపడే బీజీఎమ్ జత చేయడం లాంటివన్నీ వీళ్లే చూసుకుంటారు. తమ అభ్యర్థిని ఓటరు దగ్గరికి తీసుకెళ్లేందుకు కొన్ని సంస్థలు లైకులు, కామెంట్లు, పోస్టులకు సైతం డబ్బులిప్పిస్తున్నాయి. ఒక అభ్యర్థికి పాజిటివ్‌గా ఎవరైనా వ్యక్తులు తమ సోషల్ మీడియా అకౌంట్లలో ఏదైనా ఒక పోస్టు పెడితే రూ.50




నుంచి రూ.100 వరకు ఇస్తున్నారట కూడా. ఇక బ్లూటిక్ బాబులు తమకు అనుకూలంగా పోస్టుపెడితే లక్షల్లో ముట్టజెబుతున్నారట.

**ఉపాధి మార్గం..**

ఎన్నికల ప్రచారంలో ఈ కొత్త పోకడల కారణంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా చాలామందికి ఉపాధి లభిస్తున్నది. కంటెంట్ రైటర్లు, యాంకర్లు, వీడియో ఎడిటర్లు, వీడియో, ఫొటో గ్రాఫర్లు, సర్వేయర్లు, లిరిక్ రైటర్లు, సంగీత దర్శకులు, సోషల్ మీడియా లోతుపాతులు తెలిసిన ఎస్ఈవోలు, ట్యాగ్ ఎక్స్‌పర్ట్స్ వంటి వారిని కాంట్రాక్టు పద్ధతిన నియమించుకుంటున్నాయి పీఆర్ ఏజెన్సీలు. బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపడానికి, ఓటర్ల నంబర్లు సేకరించేందుకు, ఫోన్లు చేసి ఓట్లు అడిగేందుకు కూడా తాత్కాలికంగా ఉద్యోగులను నియమించుకుంటున్నాయి. మొత్తంగా ఎన్నికల ప్రచార జోరు బయట కన్నా సోషల్ మీడియాలోనే రంజుగా సాగేలా కనిపిస్తున్నది.

... రవికుమార్ తోటపల్లి

## మరమగ్గాలకు జవసత్వం.. చేనేతకు చేయూత

**2014కు ముందు తెలంగాణలో**

నేతన్నలకు యార్న్ సబ్సిడీ **20%**

నేతన్నల వృత్తి అభివృద్ధి కోసం ఇచ్చిన రుణం **పావలా వడ్డీ రుణం**

నేతన్నకు చేయూతకింద పొదుపుచేసుకొన్న సొమ్ముపై చెల్లించే వడ్డీ **4%**


నేతన్న ప్రమాదవశాత్తు మరణిస్తే అందే బీమా **0**

నేతన్నల కోసం సమైక్య రాష్ట్రంలో ఏటా విడుదల చేసిన నిధులు **రూ.50 కోట్లు**

**కేంద్రంలో**

కేంద్ర సర్కారు వీవర్ సర్వీస్ సెంటర్ కింద లబ్ధి పొందినవారి సంఖ్య **68 మంది**

వీవర్ సర్వీస్ సెంటర్ కింద కేంద్రం జమచేసిన మొత్తం **₹62 లక్షలు**



పదేండ్ల కాలంలో మోదీ సర్కారు రద్దు చేసిన చేనేత పథకాలు **4**

**12%** నేతన్నలు కొనే నూలుపై, అమ్మే వస్త్రాలపై జీఎస్టీ

**6%** వీవర్స్ ముద్ర కింద అందిస్తున్న రుణాలకు వడ్డీ

**10,000** ఒక్కో కార్మికుడికి గరిష్ఠంగా అందించే రుణం

ఎన్నేండ్లలోగా తిరిగి చెల్లించాలి: **3 ఏండ్లు**



### 2014 తర్వాత తెలంగాణలో

నేతన్నలకు యార్న్ సబ్సిడీ **20%** నుంచి **40%** పెంపు

నేతన్నకు చేయూత పథకంలో లబ్ధిపొందినవారి సంఖ్య **21 వేల మంది**

నేతన్నకు చేయూత పథకం కార్మికులకు జరిగిన లబ్ధి **100 కోట్లు**

తొమ్మిదేండ్లలో చేనేతపై ఖర్చు చేసిన నిధులు సుమారు **5000 కోట్లు**

నేతన్నల సంక్షేమం కోసం ఏటా బడ్జెట్‌లో కేటాయిస్తున్న మొత్తం **1,200 కోట్లు**

ఇప్పటివరకూ లక్ష రుణమాఫీ పొందిన కార్మికుల సంఖ్య: **10,148** మొత్తం: **28.97 కోట్లు**

**50%** చేనేతమిత్ర పథకం ద్వారా వస్త్రాలు, రసాయనాల కొనుగోలుపై రాయితీ

5 లక్షల బీమా అమలవుతున్న కార్మికుల సంఖ్య **40,000**



కరీంనగర్

ఉత్తర తెలంగాణలో కరీంనగర్ ప్రధాన నియోజకవర్గం. ఉవ్వెత్తున ఎగసిపడిన మలిదశ ఉద్యమంతో నియోజకవర్గ ముఖచిత్రం మారింది. బీఆర్ఎస్ కంచుకోటగా ఉన్న పట్టణం రెండు దఫాలుగా పార్టీ అభ్యర్థి గంగుల కమలాకర్‌కు రికార్డు మెజార్టీతో పట్టం కట్టింది. 2014లో, 2018లో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌పై గంగుల రెండుసార్లు ఘన విజయం సాధించారు.

# మానేరు సాక్షిగా.. ప్రగతి పరుగులెత్తగా

ప్రస్తుతం హ్యాట్రిక్ విక్టరీ దిశగా ప్రచారం ముమ్మరం చేశారు గంగుల. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. సభలు, సమావేశాలు పెట్టి బీఆర్ఎస్ చేస్తున్న, చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చెబుతున్నారు. ప్రజల మధ్యే ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న గంగుల కమలాకర్‌కే మా ఓటు అంటున్నారు కరీంనగర్ వాసులు.

### • పురోగతిలో పరుగు

కాంగ్రెస్, టీడీపీ పార్టీలు కలిసి నాలుగు దశాబ్దాలపాటు కరీంనగర్‌పై పెత్తనం చలాయించినా.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచే కరీంనగర్ అభివృద్ధిపథంలో పయనిస్తున్నది. పట్టణానికి స్వాగతం పలికే దిగువ మానేరు ఇందుకు సాక్ష్యంగా కనిపిస్తున్నది. ఏడాదంతా నిండుకుండలా తొణికిసలాడుతూ కరీంనగర్ నసీబు మారిన తీరును కండ్లకు కడుతుంది. రూ.224 కోట్ల వ్యయంతో మానేరుపై నిర్మించిన తీగల వంతెన మరో సాక్ష్యం. పట్టణంలో వెలసిన ఐటీ టవర్.. కరీంనగర్ భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తున్నది. మానేరు వాగు పరిసరాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును తెచ్చారు. దీనికి ₹410 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. పనులు పురోగతిలో ఉన్నాయి. మరోవైపు సుమారు రూ. 2,500 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి కొనసాగింది. రూ.600 కోట్లతో నగర రూపురేఖలను మార్చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. తాజాగా మెడికల్ కళాశాలకు రూ.500 కోట్లు మంజూరయ్యాయి.



### • పథకాల ఆదరువు

రైతుబంధు కింద నియోజకవర్గంలో 17,364 రైతు కుటుంబాలకు రూ.124.09 కోట్ల పెట్టుబడి సహాయం అందింది. దళిత బంధు కింద నియోజకవర్గానికి 100 యూనిట్లు వచ్చాయి. లబ్ధిదారులు వివిధ వ్యాపారాలు చేసుకుంటూ నిబ్బరంగా జీవనం సాగిస్తున్నారు.

> మిషన్ కాకతీయతో పల్లెపల్లెలో చెరువులు నిండుకుండల్లా మారాయి. ఆయకట్టుకు ఆయువుపట్టు దొరికింది. ఎస్ఆర్ఎస్పీ కాలువల ద్వారా చెరువులు, కుంటలను నింపుతున్నారు. రైతులకు సాగునీరు రంది లేకుండా పోయింది.

మిషన్ భగీరథ కింద నియోజకవర్గంలో ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నారు. ఒకప్పుడు వారానికోసారి నీళ్లు వస్తే మహాభాగ్యం అనుకున్న కరీంనగర్‌లో నేడు ప్రతిరోజూ ఇంటింటా గంగ ఉప్పొంగుతున్నది. రానున్న రోజుల్లో 24 గంటలపాటు నీటిని సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.




## డైరెక్ట్ టు ఐటీ కారిడార్

(వయా బయోడైవర్సిటీ..)

గంటల ప్రయాణం నిమిషాలకు చేరింది.. కిలోమీటర్ల దూరం.. పిలిస్తే పలికేంత దగ్గరైంది.. ట్రాఫిక్ జామ్‌లతో ఉక్కిరిబిక్కిరైన వాహనదారులు.. కాలు కిందపెట్టకుండా గమ్యస్థానాలకు చేరుతున్నారు. తెలంగాణ వచ్చాక రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా బీఆర్ఎస్ సర్కారు హైదరాబాద్ నలుమూలలా ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నది. ఐటీ కంపెనీలు పెద్ద ఎత్తున నగరానికి తరలివస్తున్న నేపథ్యంలో రాయదుర్గం వద్ద బయోడైవర్సిటీ మీదుగా నిర్మించిన ఫ్లై ఓవర్ ఐటీ కారిడార్‌కు ఎంతో ఉపయోగకరంగా మారింది. టోలిచౌకి, మెహిదీపట్నం, ఓల్డ్ సిటీ, మణికొండ, నార్సింగి ప్రాంతాల నుంచి వచ్చే ఉద్యోగులు నిమిషాల్లో తమ ఆఫీసులకు చేరుకుంటున్నారు.

# ఢిల్లీలో గొప్పలు.. గల్లీలో తిప్పలు



ఒకటి శతాధిక వసంతాల పార్టీ, ఇంకోటి ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగి ఉన్నామని చెప్పుకొనే పార్టీ.. అదేలెండి కాంగ్రెస్, బీజేపీ! హస్తినలో తమదే హవా అనే ఈ పార్టీలు తెలంగాణ గల్లీలో బొక్కబోర్లా పడటం మామూలైపోయింది! ఏదో గాలివాటంగా చెప్తున్న మాటలు కావివి. గత ఎన్నికల గణాంకాల చిట్టా విప్పితే బడా రాజకీయ పక్షాల బలమెంతో తేటతెల్లం అవుతుంది.

గతంలో అధికార పార్టీగా ఉన్న కాంగ్రెస్ 2014 ఎన్నికల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో కలిసి 286 స్థానాల్లో పోటీచేయగా.. 192 స్థానాల్లో డిపాజిట్ కోల్పోయింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ 2018 తెలంగాణ ఎన్నికల బరిలో 117 స్థానాల్లో ఘనంగానే పోటీ చేసింది. తీరా ఫలితాలు వచ్చేసరికి 102 స్థానాల్లో డిపాజిట్ గల్లంతైంది. కాషాయ దళం పరిస్థితి చూస్తుంటే ధరావతు ఘాతం గతంలో కన్నా బలంగానే తాకేలా ఉందని రాజకీయ విశ్లేషకుల అంచనా! 2018లో వివిధ జాతీయ పార్టీల తరపున మొత్తంగా 373 మంది బరిలో నిలవగా 259 మంది కనీస డిపాజిట్‌కు కావాల్సిన ఓట్లను పొందలేకపోయారు. ఇతర చిన్నాచితకా పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు కలిపి 1308 మంది ఎన్నికల్లో అదృష్టాన్ని పరీక్షించుకోగా 1301 మంది డిపాజిట్ మార్క్ అందుకోలేక చతికిలపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన పార్టీలు తమ రాజకీయ ఉనికి కోసం, పార్టీ విస్తరణ ఆకాంక్షతో బరిలో నిలుస్తున్నాయి. ఇక్కడి ప్రధాన పార్టీల్లో టికెట్ పొందలేని అభ్యర్థులు, స్థానికేతర పార్టీల బీఫారాలను చేజిక్కించుకొని పోటీలో నిలుస్తున్నారు. అయితే వారిలో అత్యధికులు డిపాజిట్ కోల్పోయి.. 'అయ్యయ్యో! చేతిలో డబ్బులు పోయెనే..' అని భారంగా పాటందుకుంటున్నారు.

... నెలకుర్తి శ్రీనివాస్‌రెడ్డి

గత రెండు సాధారణ ఎన్నికల్లో ప్రధాన పార్టీల్లో డిపాజిట్ దక్కించుకున్న వారి వివరాలు...

| | 2014 (మొత్తం 294 నియోజకవర్గాలు) | | 2018 (మొత్తం 119 నియోజకవర్గాలు) | |
|---|---|---|---|---|
| | పోటీ చేసినవి | డిపాజిట్ రానివి | పోటీ చేసినవి | డిపాజిట్ రానివి |
| బీఆర్ఎస్ | 119 | 22 | 119 | 7 |
| కాంగ్రెస్ | 286 | 192 | 99 | 6 |
| బీజేపీ | 58 | 28 | 117 | 105 |
| ఎంఐఎం | 35 | 25 | 8 | – |
| సీపీఐ | 38 | 34 | 3 | 1 |
| సీపీఎం | 68 | 65 | 26 | 26 |
| బీఎస్పీ | 253 | 251 | 106 | 102 |

## షహర్ కీ బాత్

### అభివృద్ధికి సరికొత్త నిర్వచనం



ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నమూనాగా మారింది. అంతర్జాతీయ ప్రమాణాలతో హైదరాబాద్ మహానగరం అద్భుతంగా అభివృద్ధి చెందింది. కేసీఆర్ 9 ఏండ్ల పాలనలో నగర రూపురేఖలు మారిపోయాయి. పురపాలక, ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ నిబద్ధతతో పని చేస్తున్నారు. ఐటీ రంగంలో హైదరాబాద్ అంతర్జాతీయ నగరాలతో పోటీపడుతున్నది. అందుకు కేటీఆర్ మొక్కవోని దీక్షనే కారణం. మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధితో పారిశ్రామిక వృద్ధి జరిగింది. వ్యాపారాలు పెరిగాయి. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పారిశ్రామిక విధానాలతో నాలాంటి యువ వ్యాపారవేత్తలకు ఎంతో మేలు జరిగింది. తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధికి ఓ సరికొత్త నిర్వచనాన్ని ఇచ్చింది.

– కిషన్ సింగ్ ఠాకూర్, తిరుమల బాలాజీ పేపర్ ఇండస్ట్రీ, బేగంబజార్

### హరిత హైదరాబాద్



హైదరాబాద్ అభివృద్ధిలో పరుగులు తీస్తున్నది. స్వరాష్ట్రంలో సబ్బండవర్గాల అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ చర్యల వల్ల అన్ని రంగాలు అభివృద్ధిలో దూసుకెళ్తున్నాయి. నగరంలో మౌలిక వసతులు సమకూరాయి. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణ, స్వచ్ఛత, పచ్చదనం పెంపు తదితర కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. సుందరీకరణలో భాగంగా జీహెచ్ఎంసీ పరిధిలోని పార్కుల అభివృద్ధి, నగర శివారులోని ప్రాంతాల్లో అర్బన్ ఫారెస్ట్రీని అభివృద్ధి చేయడం అభినందనీయం. సనత్‌నగర్ పరిధిలో అనేక పార్కులు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. కాలనీవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించారు. హైదరాబాద్ అంటేనే అన్ని రంగాలతో మిళితమైన అభివృద్ధి.

– గులాబ్‌సింగ్ రాజ్‌పురోహిత్, రాజస్థాన్ ట్రేడర్స్ అసోసియేషన్ నేత